నిజం మా లక్ష్యం... ప్రజలే మా శక్తి...
TMEDIA
11వ వార్షికోత్సవం 2016 - 2026
మీ ఆదరణ... మా ప్రేరణ... ధన్యవాదాలు!

Digital, tmedia.net.in

టీ-మీడియా

సంపుటి : 8
సంచిక : 332
పేజీలు : 3
బుధవారం 08.07.2026

మెయిన్ ఎడిషన్
సామాజికం.. ప్రజల పక్షం...

GSTIN: 36FDKPS1308P1ZX | Analytics ID: UA-194163459
Domain ID : DC7812B9B3101414BB98847D724E48B3A-IN

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ

మరో 11 ప్రాజెక్టులకు ఆమోదం

- రూ.9076 కోట్ల పెట్టుబడులు, 10 వేల ఉద్యోగాలు
- సీఎం అధ్యక్షతన పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు సమావేశం

టీ మీడియా, జులై 7,అమరావతి బ్యూరో : వ్యవసాయ రంగాన్ని పారిశ్రామికీకరణతో అనుసంధానిస్తూ, ఏపీని పెట్టుబడుల స్వర్గధామంగా మార్చడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు సరికొత్త అధ్యయనానికి శ్రీకారం చుట్టారు. సీఎం అధ్యక్షతన సచివాలయంలో జరిగిన 19వ పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు సమావేశంలోన్ 11 భారీ ప్రాజెక్టులకు పచ్చజెండా ఊపటంతో పాటు, రూ.9076 కోట్ల రూపాయల పెట్టుబడుల ఆమోదంతో, పారిశ్రామిక ప్రగతికి సరికొత్త బాటలు వేశారు. వీటి ద్వారా 10531 ఉద్యోగ అవకాశాలు తలుపు తట్టనున్నాయి.భవిష్యత్తులో ఇథనాల్‌కు పెరగనున్న డిమాండ్‌ను సద్వినియోగం చేసుకునేలా సరికొత్త ఇథనాల్ బ్లెండింగ్ పాలసీని తీసుకురావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. రైతు కుటుంబాలకు అదనపు ఆదాయం సమకూర్చేలా, ఎంట్రప్రెన్యూర్లుగా ఎదిగేందుకు దోహదం చేసేలా పారిశ్రామికీకరణ జరగాలని, ఆ దిశగా పెట్టుబడులను ఆకర్షించాలాని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు.ఇందులో భాగంగా భవిష్యత్‌లో పెరిగే ఇథనాల్ డిమాండ్‌ను అందిపుచ్చుకోవాలని చెప్పారు. ఇథనాల్ బ్లెండింగ్ 40 శాతానికి పెంచితే మొక్కజొన్న రైతులకు అదనపు ఆదాయం వస్తుందన్నారు. ఇథనాల్ తయారీ రంగంలో వచ్చే అన్ని పెట్టుబడులను ప్రోత్సహించాలన్నారు. పెట్రోలు, డీజిల్‌లో మిక్స్ చేసేందుకు ఇథనాల్ భారీగా అవసరం కానుందన్నారు. సంపద సృష్టి, సర్క్యులర్ ఎకానమీ అనేది ప్రభుత్వ విధానం అని స్పష్టం చేశారు. ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలను పెద్దఎత్తున ప్రోత్సహించాలని నిర్దేశించారు.

ఆమోదం తెలిపిన పెట్టుబడుల వివరాలు:

డీఎస్ఆర్ హాస్పిటాలిటీ సర్వీసెస్ సంస్థ నెల్లూరు జిల్లాలో 4 స్టార్ హోటల్ – రూ.139.92 కోట్ల పెట్టుబడి, 180 మందికి ఉపాధి.మాధవి లీజర్ అండ్ స్టేస్ ప్రైవేట్ లిమిటెడ్ వైఎస్సార్ కడప జిల్లాలో 3 స్టార్ హోటల్ – రూ.52.10 కోట్ల పెట్టుబడి, 400 మందికి ఉపాధి.శ్రీనివాసం అమ్యూజ్‌మెంట్ ప్రైవేట్ లిమిటెడ్ వైఎస్సార్ కడప జిల్లాలో సమగ్ర అమ్యూజ్‌మెంట్ పార్క్ – రూ.68.69 కోట్ల పెట్టుబడి, 690 మందికి ఉపాధి.వజ్ర హాస్పిటాలిటీ ఎల్ఎల్పీ విజయవాడలో హోటల్, బ్యాంక్వెట్, ఎగ్జిబిషన్ సెంటర్ – రూ.62.40 కోట్ల పెట్టుబడి, 450 మందికి ఉపాధి.నెక్సస్ ఇంటిగ్రేటెడ్ లాజిస్టిక్స్ పార్క్ తిరుపతి జిల్లా సత్యవేడు మండలం చిన్నఎట్టిపాకంలో ఇంటిగ్రేటెడ్ లాజిస్టిక్స్ పార్క్ – రూ.255 కోట్ల పెట్టుబడి, 400 మందికి పైగా ఉపాధి.అక్షత్ గ్రీన్‌టెక్ ప్రైవేట్ లిమిటెడ్ అనకాపల్లి జిల్లా పరవాడలో సోలార్ సెల్, మాడ్యూల్ తయారీ యూనిట్ – రూ.1,600 కోట్ల పెట్టుబడి, 750 మందికి ఉపాధి.బెర్రీ అలాయ్స్ లిమిటెడ్ బొబ్బిలి గ్రోత్ సెంటర్‌లో ఇంటిగ్రేటెడ్ మాంగనీస్ సిన్టర్, డీఆర్ఐ, కార్బన్ పేస్ట్ ప్లాంట్ – రూ.1,200 కోట్ల పెట్టుబడి, 831 మందికి ఉపాధి.జియో మైసూర్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కర్నూలు జిల్లా తుగ్గలి మండలంలో స్వర్ణగిరి గోల్డ్ మైనింగ్ ప్రాజెక్ట్ – రూ.689 కోట్ల పెట్టుబడి, 1,750 మందికి ఉపాధి.ఈకో బాక్స్ ఇండస్ట్రియల్స్ అసెట్ ప్రైవేట్ లిమిటెడ్ (గూగుల్ వేర్ హౌస్ పార్టనర్స్) విశాఖపట్నంలో లాజిస్టిక్స్, లైట్ ఇండస్ట్రియల్ పార్క్ – రూ.1,008 కోట్ల పెట్టుబడి, 5,000 మందికి ఉపాధి.అదానీ ఫౌండేషన్ విశాఖపట్నం జిల్లా కపులుప్పాడలో ప్రాజెక్టు – రూ.2,200 కోట్ల పెట్టుబడి. మోండెలీజ్ ఇండియా ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ తిరుపతి జిల్లా శ్రీ సిటీలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ – రూ.1,801 కోట్ల పెట్టుబడి, 80 మందికి ఉపాధి. టూరిస్ట్ స్పాట్‌ల దగ్గర ఎక్స్‌పీరియన్స్ సెంటర్లు : పర్యాటకరంగంలో అపార అవకాశాలు ఉన్నాయన్న సీఎం, తిమ్మమ్మ మర్రిమాను సహా రాష్ట్రవ్యాప్తంగా 100 టూరిస్ట్ స్పాట్‌ల దగ్గర ఎక్స్‌పీరియన్స్ సెంటర్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పోలవరం, దిండి, గండికోట, కంబం చెరువు, లంబసింగి లాంటి ప్రాంతాలను ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని సూచించారు. లంబసింగి, అరకు సమీపంలో రిసార్ట్ ఏర్పాటుకు జిందాల్ సంస్థ ఆసక్తి వ్యక్తం చేస్తోందన్నారు. ఏటికొప్పాక, కొండపల్లి , ధర్మవరం, మంగళగిరి, ఉప్పాడ, పొందూరు కళారూపాల్ని కూడా తీర్చిదిద్దాలని దిశానిర్దేశం చేశారు. ఇందుకోసం వివిధ శాఖలు సమన్వయంతో పనిచేయాలిలన్నారు.నేచర్, వాటర్, అమ్యూజ్మెంట్ పార్కులను అనుసంధానించాలన్న ముఖ్యమంత్రి, సూర్యలంక మాస్టర్ ప్లాన్ త్వరితగతిన రూపొందించాలని ఆదేశించారు. కుప్పంలో కంగుంది కోట, చిత్తూరు జిల్లాలో ఎలిఫెంట్ సఫారీ వంటివి అభివృద్ధి చేయాలిలన్నారు. ముఖ్యంగా పర్యాటక రంగం నుంచి జీఎస్‌డీపీకి వాటా పెరిగేలా చూడాలని ముఖ్యమంత్రి చెప్పారు. రాష్ట్రంలో పర్యాటకరంగ అభివృద్ధికి అవసరమైన హోటల్ గదులు పెద్దఎత్తున వస్తున్నాయని సీఎం అన్నారు. 2024లో 4,390 హోటల్ రూములు ఉంటే ఈ రెండేళ్లలో 9,364 హోటల్ రూముల నిర్మాణానికి అనుమతులు ఇచ్చామన్నారు. దీంతో రాష్ట్రంలో 13,753 హోటల్ రూములు అందుబాటులోకి వస్తుండగా, దీనికి కృషి చేసిన అధికారులకు సీఎం అభినందనలు తెలిపారు.

సోలార్ సెల్స్‌లో ఏపీ అగ్రగామిగా

రెన్యువబుల్ ఎనర్జీ విస్తృతం కావడంతో సోలార్ సెల్స్ తయారీ పరిశ్రమలను ఆహ్వానించాలని అధికారులకు సీఎం స్పష్టం చేశారు. సోలార్ సెల్స్‌లో ఏపీ అగ్రగామిగా నిలవాలన్నారు. ఇంకా ఏర్పాటు చేయాల్సిన 38 ఎంస్ఎంఈ పార్కులను త్వరితగతిన ప్రారంభించాలని నిర్దేశించారు. రైల్వే టెర్మినల్స్‌కు ఎంస్ఎంఈ పార్కులను ఇంటిగ్రేట్ చేయాలన్నారు. లాజిస్టిక్స్ యూనివర్సిటీ, స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లతో యువతకు ప్రయోజనం కలిగేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటయ్యే పరిశ్రమలకు గ్రీన్ ఎనర్జీ వినియోగించేలా చూడాలన్నారు. బీపీసీఎల్, ఆమ్మా ప్రాజెక్టులు త్వరగా గ్రౌండింగ్ అయ్యేలా సంప్రదింపులు జరపాలన్నారు.అనకాపల్లి జిల్లా పరవాడలో 'అక్షత్ గ్రీన్‌టెక్' సంస్థ 1,600 కోట్ల రూపాయల పెట్టుబడితో సోలార్ సెల్, మాడ్యూల్ తయారీ యూనిట్‌ను నెలకొల్పుతోంది. కపులుప్పాడలో 'అదానీ ఫౌండేషన్' ఆధ్వర్యంలో 2,200 కోట్ల రూపాయల మెగా ప్రాజెక్టుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీనితో పాటు గూగుల్ వేర్‌హౌస్ పార్టనర్స్ అయిన 'ఈకో బాక్స్ ఇండస్ట్రియల్స్' సంస్థ విశాఖలో 1,008 కోట్ల రూపాయలతో లాజిస్టిక్స్, లైట్ ఇండస్ట్రియల్ పార్క్‌ను నిర్మించనుంది. ఈ ఒక్క ప్రాజెక్ట్ ద్వారానే ఐదు వేల మందికి ఉపాధి దక్కనుంది. కర్నూలు జిల్లా తుగ్గలి మండలంలో 'జియో మైసూర్ ఇండియా' సంస్థ 689 కోట్ల రూపాయలతో 'స్వర్ణగిరి గోల్డ్ మైనింగ్' ప్రాజెక్టును చేపట్టబోతోంది. కడప జిల్లాలో మాధవి లీజర్ సంస్థ 3 స్టార్ హోటల్, శ్రీనివాసం అమ్యూజ్‌మెంట్ సంస్థ సమగ్ర అమ్యూజ్‌మెంట్ పార్కులను నిర్మించనుండటంతో ఇక్కడ స్థానిక యువతకు భారీగా ఉపాధి లభిస్తుంది.రెండేళ్లలో ఇప్పటివరకు 19 ఎస్ఐపీబీ సమావేశాలు నిర్వహించగా 339 ప్రాజెక్టులకు ఆమోదం తెలిపారు. వీటితో రాష్ట్రానికి మొత్తం రూ.11,86,271 కోట్ల విలువైన పెట్టుబడులు రానుండగా. 10,41,821 మందికి ఉపాధి అవకాశాలు కలుగుతాయని అంచనా.

కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు

ఒకటో తారీఖునే జీతాలు

- సీఎం రేవంత్ రెడ్డి

టిమీడియా?, జూలై 7, హైదరాబాద్ బ్యూరో : మరింత పారదర్శకత కోసం తెలంగాణ రాష్ట్రంలో పరిపాలన వ్యవస్థను డిజిటలైజ్ చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. డిజిటల్ గవర్నెన్స్‌కు ప్రణాళికలు సిద్ధం చేయడంతో పాటు అవసరమైన చట్టాలను రూపొందించాలని చెప్పారు. ప్రజలకు మెరుగైన సేవలను అందించడంతో పాటు సంక్షేమ పథకాలు నేరుగా లబ్ధిదారులకు చేర్చేందుకు డిజిటల్ గవర్నెన్స్ ఉపయోగపడుతుందని అభిప్రాయపడ్డారు. ఎంసీఆర్? హెఆర్డీలోని బోధి పెవిలియన్ లో కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు.

ఏజెన్సీలపై కఠిన చర్యలు తీసుకోవాలి

ప్రభుత్వ ఉద్యోగులతో పాటు కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ఒకటో తారీఖున జీతాలు అందించేందుకు వివరాలను పూర్తిగా డిజిటలైజ్ చేయాలని అధికారులకు సూచించారు. వివిధ విభాగాలలోని కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు, జీతాలు, బ్యాంక్ అకౌంట్ వివరాలను పూర్తిగా డిజిటలైజ్ చేయాలని ఆదేశించారు. తెలంగాణ రాష్ట్రంలో దాదాపు 4,800 కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఏజెన్సీలు ఉండగా ఇందులో 4,300 ఏజెన్సీలు ఉద్యోగులకు ఈఎస్ఐ, పీఎఫ్ చెల్లించడం లేదని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఏజెన్సీలకు ప్రభుత్వం నిధులు విడుదల చేసినప్పటికీ ఉద్యోగులకు సమయానికి జీతాలు చెల్లించడం లేదన్న సీఎం అలాంటి ఏజెన్సీలపై కఠిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు.

అధికారులతో కమిటీ ఏర్పాటు చేయాలి

డిజిటల్ గవర్నెన్స్?తో సమస్యకు చెక్ పెట్టాలని రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ఒకటి నుంచి 5వ తేదీలోగా పారదర్శకంగా జీతాలు చెల్లింపులు జరిపేందుకు డిజిటల్ గవర్నెన్స్ ఉపయోగపడుతుందని అన్నారు. అందుకే పూర్తి వివరాలను డిజిటలైజ్ చేయాలన్న సీఎం అందుకోసం వివిధ విభాగాల అధికారులతో కమిటీ ఏర్పాటు చేయాలని సూచించారు. కమిటీ 100 రోజుల్లో ఈ అంశాన్ని కొలిక్కి తీసుకురావాలని ఆదేశించారు. హెల్త్ కార్డులు, ఇతర బెనిఫిట్స్ అమలు చేసేందుకు ప్రభుత్వ ఉద్యోగుల వివరాలను కూడా డిజిలైజ్ చేయాలని సీఎం తెలిపారు. నిరంతరం పర్యవేక్షించేందుకు ఆర్థిక శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సమీక్షలో ఎంపీ నరేందర్ రెడ్డి, సలహాదారు రామకృష్ణారావు, సీఎస్ సంజయ్ జాజు, ఉన్నతాధికారులు జయేష్ రంజన్, శేషాద్రి, శాంతి కుమారి, సందీప్ కుమార్ సుల్తానియా, గౌరవ్ ఉప్పల్, వేతన సవరణ కమిషనర్ ఎన్. శివ శంకర్ ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

ఈసీ నోటీసులకు

సమాధానం చెప్పండి

- కల్వకుంట్ల కవితకు సూచించిన హైకోర్టు

టిమీడియా?, జూలై 7, హైదరాబాద్ బ్యూరో : టీఆర్?ఎస్? పేరు విషయంలో ఎన్నికల కమిషన్ అభ్యంతరాలపై కల్వకంట్ల కవిత దిల్లీ హైకోర్టును ఆశ్రయించింది. టీఆర్ఎస్ పేరును తన పార్టీ పేరుగా ఖరారు చేయాలని పిటిషన్?లో ఆమె విజ్ఞప్తి చేశారు. విచారణకు స్వీకరించిన ధర్మాసనం ముందుగా జూన్ 23న ఈసీ ఇచ్చిన నోటీసుకు సరైన రీతిలో సమాధానం చెప్పాలని ఆదేశించింది. ఈ సమయంలో ఆదేశాలు జారీచేస్తే ఈసీ విధుల్లో జోక్యం చేసుకోవడమేని తెలిపింది.

అప్పుడే కోర్టుకు రండి

టీఆర్ఎస్ రిజిస్ట్రేషన్‌పై తీవ్రమైన అభ్యంతరాలు వచ్చాయని కోర్టు గుర్తు చేసింది. అభ్యంతరాలు ఏమీ ఇవ్వలేదని, వ్యక్తిగతంగా వాదనలకు అవకాశం ఇవ్వలేదని కవిత న్యాయవాదులు వాదించారు. నిబంధనల ప్రకారమే నడుచుకున్నామని ఈసీ తెలిపింది. టీఆర్ఎస్ అనేది ఒకే పేరుగా కనిపిస్తుందని ప్రత్యామ్నాయ పేర్లు ఇవ్వాలని, తెలంగాణ రక్షణ సమితి పేరు టీఆర్ఎస్‌కు అర్థం వచ్చేలా ఉందని హైకోర్టు పేర్కొంది. ఈసీ లేవనెత్తిన అభ్యంతరాలకు సమాధానం చెప్పాలని, ఈసీకి సమాధానాలు చెప్పాకే కోర్టుకు రావాలని కవితకు న్యాయస్థానం సూచించింది.

ఆ పేరుకు విశిష్టమైన ప్రత్యేక గుర్తింపు వచ్చింది

టీఆర్ఎస్ పార్టీపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ బీఆర్ఎస్ గతంలో కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదులు చేసింది. తమ అభ్యంతరాల్లో కీలక అంశాలను ప్రస్తావనకు తీసుకువచ్చింది. ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో టీఆర్?ఎస్ (తెలంగాణ రాష్ట్ర సమితి)? అనే పేరు ప్రజల భావోద్వేగాలతో ముడిపడి ఉందని, 14 సంవత్సరాల ఉద్యమ చరిత్రలో ఆ పేరుకు విశిష్టమైన ప్రత్యేక గుర్తింపు వచ్చిందని పేర్కొంది.పార్టీ పేరు మారి భారత రాష్ట్ర సమితిగా మారినా ఇప్పటికీ తెలంగాణ ప్రజలు తమ పార్టీని టీఆర్?ఎస్?గానే పరిగనిస్తున్నారని, అలాంటి పరిస్థితుల్లో అదే సంక్షిప్త నామాన్ని మరో రాజకీయ పార్టీకి కేటాయిస్తే ప్రజల్లో గందరగోళం ఏర్పడే అవకాశం ఉందని ఎన్నికల సంఘం దృష్టికి తీసుకెళ్లింది. కవిత పార్టీ పేరుపై ప్రధానంగా భారత రాష్ట్ర సమితి పార్టీ నేతలు, శ్రేణులు, అనుచరులవే భారీ స్థాయిలో అభ్యంతరాలు వెళ్లాయి. కవిత టీఆర్?ఎస్? పార్టీ పేరు వాడడంపై రాష్ట్రానికి చెందిన తెలంగాణ రాజ్య సమితి పార్టీ సైతం అభ్యంతరం వ్యక్తం చేసింది.

మహారాష్ట్రలోనూ టీఆర్ఎస్

కవిత పార్టీ ప్రకటనకు ముందే టీఆర్?ఎస్? పేరుపై మరో అప్లికేషన్ ఈసీకి చేరింది. మహారాష్ట్రలోని సోలాపూర్ కేంద్రంగా పని చేస్తున్న తెలంగాణ రాష్ట్ర సామాజిక సేన సంస్థ–టీఆర్ఎస్? సంక్షిప్త నామాన్ని కోరుతూ ఎన్నికల సంఘాన్ని ఆశ్రయించింది. ఆ సంస్థ తరఫున దయానంద్ మహాదేవ్ మామ్ డ్యాల్ అనే వ్యక్తి ఎన్నికల సంఘానికి అప్లై చేసినట్లు సమాచారం.

కవితకు ఈసీ లేఖ

కవిత ఏప్రిల్? 25న ఏర్పాటు చేసిన టీఆర్ఎస్ పార్టీ పేరుపై పెద్ద సంఖ్యలో ఫిర్యాదులు అందినట్లు కేంద్ర ఎన్నికల సంఘం తెలిపింది. దీంతో ప్రత్యామ్నాయ పేర్లు సూచించాలని కోరుతూ కవితకు లేఖను రాసింది. అభ్యంతరాలపై లేఖను పంపిన ఈసీకి తెలంగాణ రక్షణ సేన సమాధానాలు పంపింది.

రామ మందిరం

కానుకలన్నీ సురక్షితం

- 32 కిలోల బంగారం, 1518 కిలోల వెండి ఉందన్న ట్రస్ట్

టిమీడియా?, జూలై 7, ఢిల్లీ బ్యూరో : అయోధ్య శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్టులో విరాళాల దుర్వినియోగం ఆరోపణలపై దర్యాప్తు కొనసాగుతున్న వేళ ట్రస్ట్ కీలక ప్రకటన చేసింది. భక్తులు సమర్పించిన విలువైన బంగారం, వెండి, వజ్రాభరణాలు సహా అన్ని కానుకలు పూర్తిగా భద్రంగానే ఉన్నాయని, ఒక్క వస్తువూ కనిపించకుండా పోలేదని ట్రస్ట్ కోశాధికారి స్వామి గోవింద్ దేవ్ గిరి స్పష్టం చేశారు. ఇదే సమయంలో ట్రస్ట్ పరిపాలనలో సంస్కరణలు చేపడుతూ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌ను (సీఈఓ) నియమించాలని నిర్ణయించింది. మరోవైపు కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీ, బీజేపీ, యూపీ ప్రభుత్వం మధ్య ఈ వ్యవహారంపై రాజకీయ విమర్శలు మరింత ముదిరాయి.అయోధ్యలో మీడియా సమావేశంలో ట్రస్ట్ అధికారులు భక్తులు సమర్పించిన బంగారు రామచరిత మానస్, వజ్రాల హారాలు, కిరీటాలు, వెండి ఇటుకలు, చరణ పాదుకాలు వంటి విలువైన వస్తువుల్ని ప్రదర్శించారు. ట్రస్ట్ వివరాల ప్రకారం 2026 మార్చి 31 నాటికి 32.259 కిలోల బంగారంతో చేసిన వస్తువులు, 1518.925 కిలోల వెండి, వెండి వస్తువులు ట్రస్ట్ అధీనంలో ఉన్నాయి.

వీటిలో 849.272 కిలోల వెండిని కేంద్ర ప్రభుత్వ మింట్ పర్యవేక్షణలో శుద్ధి చేసినట్లు ట్రస్ట్ తెలిపింది.

భక్తులు సమర్పించిన మొత్తం 2926 విలువైన వస్తువులన్నింటికీ ప్రత్యేక ఇన్వెంటరీ నిర్వహిస్తున్నామని గోవింద్ దేవ్ గిరి తెలిపారు. ఇంకా ప్రతి విరాళానికి దాత పేరు, విరాళం ఇచ్చిన తేదీ, వస్తువు వివరాలు, రసీదు అన్నీ నమోదు చేస్తున్నట్లు

మిగతా 3లో..

మంత్రిని గౌరవించమని కడియం శ్రీహరికి చెప్పండి

- రేవంత్ రెడ్డికి కొండా సురేఖ లేఖ

టీ మీడియా, జులై 7,హైదరాబాద్ బ్యూరో: తెలంగాణ కాంగ్రెస్‌లో మరోసారి అంతర్గత విభేదాలు బహిర్గతమయ్యాయి. దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఫిర్యాదు చేశారు. మూడు పేజీల లేఖ రాసిన మంత్రి కొండా సురేఖ తాను శాఖా మంత్రిగా తనకు సమాచారం ఇవ్వకుండా దేవాదాయ శాఖ అధికారులతో అధికారిక సమీక్ష నిర్వహించారని శ్రీహరిపై ఆమె ఆరోపించారు.పరిపాలనా నిబంధనలకు విరుద్ధం : శాఖా పరిపాలన, విధాన నిర్ణయాలు, అధికారిక సమీక్షలు, అభివృద్ధి కార్యక్రమాల పర్యవేక్షణ పూర్తిగా సంబంధిత శాఖా మంత్రి పరిధిలోనే ఉంటాయని మంత్రి కొండా సురేఖ లేఖలో స్పష్టం చేశారు. అయినప్పటికీ బొగ్గుల కుంట దేవాదాయ శాఖ కార్యాలయంలో దేవాలయాల అభివృద్ధి, మాస్టర్ ప్లాన్లు, దేవాలయ భూముల పరిరక్షణ, నిధుల కేటాయింపులు, అధికారులకు గడువులు విధించడం వంటి అంశాలపై ఎమ్మెల్యే అధికారులతో సమీక్ష నిర్వహించడం పరిపాలనా నిబంధనలకు విరుద్ధమని ఆమె పేర్కొన్నారు.ఇది కేవలం పరిపాలనా లోపం మాత్రమే కాదని, మంత్రి అధికారాలను బేఖాతరు చేసిన చర్యగా అభివర్ణించారు. ఇలాంటి చర్యలు ప్రభుత్వ పరిపాలనా

మిగతా 3లో..

24 గంటల్లో 600 మిల్లీమీటర్ల వర్షం

2లో..

ధరణి డాక్యుమెంట్లపై విచారణ

3లో..

ఫ్రాన్స్ అధ్యక్షుడికి తప్పిన పెను ప్రమాదం

- **మెక్రాన్ బసచేసిన హోటల్ వద్ద భారీ పేలుడు**

టిమీడియా?, జూలై 7, ఢిల్లీ బ్యూరో :

ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయెల్ మెక్రాన్ సిరియా పర్యటనలో ఉండగా ఆ దేశ రాజధాని డమాస్కస్‌లో వరుస బాంబు పేలుళ్లు సంభవించడం కలకలం రేపింది. సిరియా అధ్యక్షుడు అహ్మద్ అల్-షరాతో సమావేశం కోసం అధ్యక్ష భవనంలోకి మెక్రాన్ ప్రవేశించిన కొద్దిసేపటికే ఈ ప్రమాదం జరిగింది. మెక్రాన్ బస చేసిన ఫోర్ సీజన్స్ హోటల్ సమీపంలోనే పేలుళ్లు జరిగాయి. ఈ మేరకు సిరియా మీడియా నివేదించింది. అయితే మెక్రాన్ సురక్షితంగా ఉన్నారని, ఇరు దేశాధినేతల చర్చలు కొనసాగుతున్నాయని ఫ్రాన్స్ అధ్యక్ష కార్యాలయం స్పష్టం చేసింది.

రాజధాని నగర నడిబొడ్డున జరిగిన ఈ ఘటనకు పేలుడు పరికరాలే కారణమని అక్కడి మీడియా కథనాలు వెల్లడించాయి. డమాస్కస్‌లో రద్దీగా ఉండే వీధిలోని ఒక చెత్తబుట్టలో, అలాగే పార్క్ చేసిన కారులో బాంబులను అమర్చి దుండగులు ఈ పేలుళ్లకు పాల్పడ్డారని తెలిపాయి. ఈ దాడిలో పలువురు పోలీసు అధికారులతో సహా నలుగురు గాయపడ్డారని, ఎటువంటి మరణాలు సంభవించలేదని ఆ నివేదిక పేర్కొంది. ప్రస్తుతం దాడి జరిగిన ప్రదేశంలో దర్యాప్తు జరుగుతోంది. ప్రమాదస్థలిలో దట్టమైన పొగ అలుముకుంది. అలాగే, ఘటనా స్థలిలో ఒక వ్యాన్, మోటార్‌సైకిల్ మంటల్లో కాలిపోవడం వంటి దృశ్యాలు సోషల్? మీడియాలో వైరల్? అయ్యాయి.

అల్? షరా ప్రభుత్వానికి పెద్ద ఎదురుదెబ్బగా మారిన పేలుళ్లు

2024లో బషర్ అల్-అసద్ పాలనను తిరుగుబాటు ద్వారా కూలదోసి అహ్మద్ అల్-షరా అధికారంలోకి వచ్చారు. శాంతిభద్రతలను పునరుద్ధరించడానికి ఆయన ప్రయత్నిస్తున్న తరుణంలో ఈ పేలుళ్లు ఆయన ప్రభుత్వానికి పెద్ద ఎదురుదెబ్బగా మారాయి. అల్-షరా గతంలో అల్-ఖైదాతో సంబంధాలున్న 'హయత్ తహ్రీర్ అల్-షమ్' ఉగ్రవాద ముఠాకు నాయకత్వం వహించారు. అయితే ప్రస్తుతం ఆయన తన ఇస్లామిక్ ప్రభుత్వ విధానాలను మార్చుకుని, మైనారిటీల నమ్మకాన్ని చూరగొనడానికి, పాశ్చాత్య దేశాల మద్దతును పొందేందుకు ఆయన ప్రయత్నిస్తున్నారు.

ఆంక్షలు తొలగించడంలో మెక్రాన్?బి కీలక పాత్ర

ఇదిలా ఉండగా, సిరియాపై ఉన్న అంతర్జాతీయ ఆంక్షలను చాలా వరకు తొలగించేలా యూరప్, అమెరికాలపై ఒత్తిడి తీసుకురావడంలో మెక్రాన్ కీలక పాత్ర పోషించారు. ఆయన సోమవారం రాత్రి ఒక ఆర్థిక ప్రతినిధి బృందంతో ఆ దేశానికి చేరుకున్నారు. 2024లో తిరుగుబాటు ద్వారా బషర్ అస్సాద్‌ను గద్దె దించి అల్-షరా అధికారంలోకి వచ్చిన తర్వాత, సిరియాలో తొలిసారిగా పాశ్చాత్య దేశాధినేత మెక్రాన్ పర్యటిస్తున్నారు. 14 ఏళ్ల సుదీర్ఘ అంతర్యుద్ధంతో అతలాకుతలమైన సిరియా పునర్నిర్మాణానికి పెట్టుబడులను ఆకర్షించేందుకు ఈ పర్యటన అత్యంత కీలకమైందిగా భావిస్తున్నారు. ఈ దాడికి ఏ ఉగ్రవాద సంస్థ కూడా ఇప్పటివరకు బాధ్యత వహించలేదు. కొన్ని రోజుల క్రితమే డమాస్కస్‌లోని జస్టిస్ ప్యాలెస్ సమీపంలోని ఒక కేఫ్‌లో జరిగిన పేలుడులో 10 మంది మరణించారు. తాజాగా జరిగిన ఈ దాడులు సిరియాలో స్థిరత్వాన్ని తీసుకురావడానికి ప్రయత్నిస్తున్న కొత్త ప్రభుత్వానికి పెద్ద సవాలుగా మారాయి. ఇక, సిరియాలోని అల్- షరా ప్రభుత్వం దేశంపై పూర్తి నియంత్రణను సాధించడానికి, వివిధ తిరుగుబాటు ముఠాలు, సాయుధ సమూహాల మధ్య జరుగుతున్న అంతర్గత హింసను అణచివేయడానికి తీవ్రంగా శ్రమిస్తోంది. ఈ సుదీర్ఘ అశాంతి, గందరగోళ పరిస్థితుల్లోనూ, దేశంలోని మిగిలిన ప్రాంతాలతో పోలిస్తే రాజధాని నగరమైన డమాస్కస్?లో ఇప్పటివరకు చాలా వరకు ప్రశాంతంగానే ఉంది. అయితే, ఫ్రాన్స్ అధ్యక్షుడి పర్యటన వేళ జరిగిన ఈ తాజా పరిణామం అక్కడి శాంతిభద్రతలపై ఆందోళన కలిగిస్తున్నాయి. సిరియాలో గత 14 ఏళ్లుగా జరిగిన అంతర్యుద్ధం కారణంగా దాదాపు 5 లక్షల మంది ప్రజలు ప్రాణాలు కోల్పోయారని నివేదికలు వెలువడ్డాయి. అలాగే లక్షలాది మంది ప్రజలు తమ ఇళ్లను వదిలి ఇతర ప్రాంతాలకు వలస వెళ్లాల్సి వచ్చిందని తెలిపాయి. దేశంలోని రోడ్లు, ఆసుపత్రులు, భవనాలు వంటి మౌలిక సదుపాయాలన్నీ పూర్తిగా ధ్వంసమయ్యాయని పేర్కొన్నాయి. అయితే, సిరియా పునర్నిర్మాణానికి ఇతర దేశాలు, అంతర్జాతీయ వ్యాపార సంస్థలు భారీగా పెట్టుబడులు పెడతామని హామీలు ఇచ్చినప్పటికీ, దేశాన్ని తిరిగి పూర్వస్థితికి తీసుకురావడానికి, కోట్ల మంది ప్రజలను పేదరికం నుంచి రక్షించడానికి ఇంకా వందల బిలియన్ డాలర్ల నిధులు అవసరమవుతాయని నివేదికలు చెబుతున్నాయి.

సాయినాథుని వార్షికోత్సవానికి సర్వం సిద్ధం

టీ మీడియా, జులై 7, పెద్దపల్లిజిల్లా ప్రతినిధి:

సుల్తానాబాద్ పట్టణంలోని స్వప్న కాలనీలో వెలసిన శ్రీ గణపతి దత్తాత్రేయ సుప్రభాత శ్రీ శిర్డీ సాయిబాబా దేవాలయంలో 17వ వార్షికోత్సవం, గురుపౌర్ణమి మహోత్సవాలను గురువారం 9న వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ కమిటీ చైర్మన్,సభ్యులు తెలిపారు. ఆలయ ప్రాంగణాన్ని విద్యుత్ దీపాలతో, పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించడంతో పాటు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిర్వాహక కమిటీ విస్తృత ఏర్పాట్లు చేపట్టింది. ఉదయం 5 గంటలకు కాకడ హారతితో కార్యక్రమాలు ప్రారంభమై గణపతి పూజ, పుణ్యాహవాచనం, సాయిబాబా విశేష అభిషేకం, పంచామృతాభిషేకం, అష్టోత్తర శతనామార్చన, ప్రత్యేక అర్చనలు, హోమాలు, మంగళహారతులు నిర్వహించనున్నారు. అనంతరం తీర్థప్రసాదాలు పంపిణీ చేయనున్నారు. మధ్యాహ్నం 12 గంటలకు మహామంగళహారతి అనంతరం భక్తులందరికీ మహా అన్నదాన కార్యక్రమం ,మధ్యాహ్నం, సాయంత్రం భజనలు, సత్సంగాలు, సాయిబాబా మహిమలను వివరిస్తూ ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. రాత్రి శేజ్ హారతితో ఉత్సవాలు ముగియనున్నాయి. గురుపౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉండటంతో ప్రత్యేక పార్కింగ్, తాగునీరు ఏర్పాట్లు చేసినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. భక్తులు సాయినాథుని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొని ఆయన ఆశీస్సులు పొందాలని కోరారు. ఈ ఉత్సవాలను విజయవంతం చేసేందుకు ఆలయ కమిటీ సభ్యులు, దాతలు, స్వచ్ఛంద సేవకులు, స్థానిక యువకులు విస్తృతంగా సహకరిస్తున్నారని నిర్వాహకులు పేర్కొన్నారు. గురుపౌర్ణమి సందర్భంగా జరిగే ఆధ్యాత్మిక కార్యక్రమాలు భక్తులకు ఆధ్యాత్మిక ప్రశాంతతను కలిగిస్తాయని, ప్రతి ఒక్కరూ కుటుంబ సమేతంగా హాజరై సాయినాథుని కృపకు పాత్రులు కావాలని వారు విజ్ఞప్తి చేశారు.

రాష్ట్రస్థాయి పోటీల్లో మోడల్ స్కూల్ విజయం

టీ మీడియా, జులై 7, పెబ్బేరు:

వనపర్తి జిల్లా పెబ్బేరు పట్టణంలో రాష్ట్రస్థాయి ఫుట్ బాల్ పోటీల్లో అద్భుత ప్రతిభ కనబరిచి గెలుపొందిన పెబ్బేరు మోడల్ స్కూల్ విద్యార్థులను మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ అభినందించారు విద్యార్థుల కృషి క్రీడా స్ఫూర్తి జిల్లాకు గర్వకారణమని ఆయన పేర్కొన్నారు ఇలాంటి విజయాలు ఇతర విద్యార్థులకు స్ఫూర్తినిస్తాయని భవిష్యత్తులో జాతీయ స్థాయిలోనూ రాణించాలని ఆకాంక్షించారు క్రీడలను ప్రోత్సహించడానికి మున్సిపాలిటీ తరపున ఎల్లప్పుడూ సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు విద్యార్థులను వారికి శిక్షణ ఇచ్చిన కోచ్‌లను పాఠశాల యాజమాన్యాన్ని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలోమార్కెట్ డైరెక్టర్ రామన్ గౌడు రణధీర్ రెడ్డి ప్రిన్సిపాల్ నరేష్ కుమార్ ఫిజికల్ డైరెక్టర్ కమలాకర్ ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

రైతుల కొరకు ఎన్ని కోట్లైనా ఖర్చు పెడతాం

- **మంత్రి వాకిటి శ్రీహరి**

టీ మీడియా, జులై 7, అమరచింత:

వనపర్తి జిల్లా అమరచింత మండలంలో రూ.6.60 కోట్లతో చంద్రఘడ్ -నాగిరెడ్డి పల్లి -బెక్కరపల్లి ఎత్తిపోతల పథకాల మరమ్మత్తు పనులకు మంత్రి వాకిటి శ్రీహరి శంకుస్థాపన చేశారు.

మక్తల్ నియోజకవర్గంలోని అమరచింత మండలం ఈర్లదిన్నె గ్రామంలో చంద్రఘడ్--నాగిరెడ్డిపల్లి--బెక్కర్‌పల్లి ఎత్తిపోతల పథకాల మరమ్మత్తు పనులకు రూ.6 కోట్ల 58 లక్షల 50 వేల (దాదాపు రూ.7 కోట్లు) వ్యయంతో చేపట్టనున్న మరమ్మత్తు పనులకు రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, గత పదేళ్లలో లిఫ్ట్‌ల నిర్వహణకు ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదని, కనీసం గ్రీజు డబ్బా కూడా ఇవ్వని పరిస్థితులు నెలకొన్నాయని విమర్శించారు. ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఈ లిఫ్ట్‌ల పునరుద్ధరణకు భారీ నిధులు మంజూరు చేసిందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రిఉఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క, సాగునీటి శాఖ

మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు సవాళ్లుగా ఉన్నప్పటికీ సాగునీటి ప్రాజెక్టులకు నిధులు తీసుకొస్తున్నామని పేర్కొన్నారు. తనను ఎమ్మెల్యేగా గెలిపించిన ప్రజలకు అభివృద్ధి చేయడం తన బాధ్యత అని స్పష్టం చేసిన మంత్రి, జంగంరెడ్డిపల్లి, భూత్పూర్ ప్రాంతాల్లో కూడా కొత్త సాగునీటి పథకాలు తీసుకొస్తున్నామని వెల్లడించారు. బీఆర్ఎస్ పాలనలో రైతులు తీవ్ర నిర్లక్ష్యానికి గురయ్యారని, "వరి వేస్తే ఉరి" అన్న పరిస్థితులు సృష్టించారని విమర్శించారు. రైతులు పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర ఇవ్వలేదని, కానీ తమ ప్రభుత్వం సన్న వడ్లకు క్వింటాల్‌కు రూ.500 బోనస్ ఇస్తూ రైతులకు అండగా నిలుస్తోందన్నారు. తెలంగాణలో పండిన ధాన్యం తెలంగాణ ప్రజలకే ఉపయోగపడాలనే లక్ష్యంతో రేషన్ దుకాణాల ద్వారా ఉచితంగా సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని తెలిపారు. జూరాల నీటి విషయంలో ప్రభుత్వాన్ని అభాసుపాలు చేయడానికి బీఆర్ఎస్ నేతలు కుట్రలు చేస్తున్నారని ఆరోపించిన మంత్రి, నీరు అందరిదని, సమస్యలు ఉంటే చర్చల ద్వారా పరిష్కరించుకోవాలని సూచించారు. చంద్రఘడ్ లో 950 ఎకరాల ఆయకట్టు, 705 కుటుంబాలకు రూ.1.92 కోట్లు, బెక్కర్‌పల్లి లిఫ్ట్‌కు 4,900 ఎకరాల ఆయకట్టు, 885 కుటుంబాలకు రూ.2.13 కోట్లు, నాగిరెడ్డిపల్లి లిఫ్ట్‌తో కలిపి మొత్తం సుమారు 15 వేల ఎకరాల ఆయకట్టుకు రూ.6.58 కోట్లకు పైగా ప్రభుత్వం ఖర్చు చేస్తోందని వివరించారు. రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని, ప్రజల కోసం పనిచేసే ప్రభుత్వాన్ని ప్రజలు ఆదరించాలని, విమర్శలు చేసే వారిని గత పదేళ్లలో ఏమి చేశారో ప్రశ్నించాలని మంత్రి వాకిటి శ్రీహరి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కల్లు గీత కో-ఆపరేటివ్ కార్పొరేషన్ వైస్ చైర్మన్ నాగరాజు గౌడ్, స్థానిక సర్పంచులు, అమరచింత, నర్వ మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజేందర్ రెడ్డి, చెన్నయ్య సాగర్ తదితరులు పాల్గొన్నారు.

రూ.కోట్లలో ఆదాయం వస్తున్నా

- **'పైసా' ఉపయోగం లేదు!**

టిమీడియా?, జూలై 7, వనపర్తి :

బంగారు గుడ్డు పెట్టే బాతు చేతిలో ఉన్నా, అవసరానికి వాడుకోలేని తీరుగా ఉంది వనపర్తి జిల్లా పెబ్బేరు మున్సిపాలిటీ పరిస్థితి. ప్రతి శనివారం పెబ్బేరులో జరిగే సంతలో ఆవులు, గేదెలు, మేకలు, గొర్రెలు సహా కూరగాయలు, ఇతర వస్తువులు కలిసి దాదాపు రూ.5 నుంచి రూ.7 కోట్ల వరకూ కొనుగోళ్లు జరుగుతుంటాయి. మున్సిపాలిటీకి పన్నుల రూపంలో ఏటా రూ.మూడున్నర కోట్ల ఆదాయం వస్తుంది. అయితే సంత స్థలం వివాదంతో బల్దియాకు ఈ ఆదాయం అందడం లేదు. దీంతో సమస్య తీవ్రతరమవుతోంది.

క్రయవిక్రయాలు జోరుగా

అతిపెద్ద పశువుల వాణిజ్య సంతగా పేరుగాంచిన వనపర్తి జిల్లా పెబ్బేరు సంతను స్థల వివాదం వెంటాడుతోంది. ఈ సంతకు తెలుగు రాష్ట్రాలతో పాటు కర్ణాటక, తమిళనాడు, కేరళ నుంచి కొనుగోలుదారులు, వ్యాపారులు వస్తుంటారు. పశువుల సంత, మేకల సంత, తైబజారు పేరుతో మూడు విభాగాలుగా ఇక్కడ సంత జరుగుతుంది. స్థానిక పశువులు, ఒంగోలు గిత్తలు, ముర్రా జాతి గేదెలు, జెర్సీ ఆవుల క్రయవిక్రయాలు జరుగుతుంటాయి. ప్రతి శనివారం సంత జరుగుతుండగా, సుమారు రూ.5 నుంచి రూ.7 కోట్ల వరకు టర్నోవర్ జరుగుతుంది. దీనిపై మున్సిపాలిటీకి పన్నుల రూపంలో ఏటా దాదాపు రూ.మూడున్నర కోట్ల ఆదాయం వస్తుంది. అయితే స్థలం అంశంలో వివాదం, కోర్టు పరిధిలో ఉండటంతో మున్సిపాలిటీ సంతకు టెండర్లు నిర్వహించడం లేదు. దీంతో ఆదాయం శూన్యమై కనీసం సిబ్బందికి జీతాలిచ్చేందుకూ ఇబ్బందులు పడుతున్నట్లు పురపాలక అధికారులు చెబుతున్నారు.

సంత స్థలాన్ని పరిరక్షిస్తున్న స్థానికులు

సంత నిర్వహణకు మున్సిపాలిటీ టెండర్లు పిలవకపోయినా వేణుగోపాల స్వామి గుడి భూ పరిరక్షణ సమితి పేరుతో స్థానికులే సంత నిర్వహిస్తున్నారు. అక్రమార్కుల నుంచి సంత స్థలాన్ని పరిరక్షిస్తూ వేణుగోపాల స్వామి పేరు మీద బ్యాంకు ఖాతా తెరిచి ప్రతి సంతకు రూ.6 లక్షల 40 వేల అందులో జమ చేస్తున్నట్లు వెల్లడిస్తున్నారు. ఇక్కడ సంత నిర్వహణకు వీలు కాని పరిస్థితుల్లో కనీసం వేరే చోటైనా స్థలం ఇప్పించాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

ప్రభుత్వ చొరవ అవసరం

ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు స్థానిక ఎమ్మెల్యే మేఘారెడ్డి సంత స్థలాన్ని కాపాడాలని కాంట్రాక్టర్లు కోరుతున్నారు. గత పాలకుల నిర్లక్ష్యం వల్లే మార్కెట్ స్థలం పూజారులకు వెళ్లిపోయిందని మున్సిపల్ అధికారులు చెబుతున్నారు. ప్రభుత్వం చొరవ తీసుకుని సంత స్థలాన్ని మున్సిపాలిటీకి చెందేలా చూడాలని కోరుతున్నారు. సంతపై ఆధారపడి వేలాది కుటుంబాలు జీవనోపాధి పొందుతున్నట్లు స్థానికులు చెబుతున్నారు. స్థల వివాదంపై ప్రభుత్వం జోక్యం చేసుకుని సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

స్వార్థ ప్రయోజనాల కోసమే కాళేశ్వరం ప్రాజెక్టు

- **ప్రభుత్వ విప్.విజయ రమణారావు**

టీ మీడియా, జులై 7, పెద్దపల్లి జిల్లా ప్రతినిధి:

బిఆర్ఎస్ నాయకులు కాళేశ్వరం ప్రాజెక్టు మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల, ప్రాజెక్టులపై రైతులకు ప్రజలకు విష ప్రచారాన్ని చేరవేస్తున్నారని అవి ఎవరి ప్రయోజనాల కోసం చేస్తున్నారో ప్రజలకు, రైతులకు తెలుసని అన్నారు. రైతన్నకి అవసరమైన నీరు అందించేందుకు పైపుల ద్వారా ఎత్తిపోసే అవసరం లేకుండానే తుమ్మడి హైట్టిని ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి తూమ్మిడి ఎట్టి నుండి ఎల్లంపల్లి కి నీరును తీసుకువచ్చే విధంగా రూపకల్పన చేపట్టారని తెలిపారు. బి ఆర్ ఎస్ ప్రభుత్వం ఒక లక్ష కోట్ల రూపాయలతో ప్రజా ధనాన్ని వెచ్చించి కాళేశ్వరం ప్రాజెక్ట్ తమ స్వార్థ ప్రయోజనాల కోసం వారి కుటుంబ ప్రయోజనాల కోసం నిర్మాణం చేపట్టారని అన్నారు. ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా నీళ్లను కింది నుండి పైకి ఎత్తిపోసే ప్రాజెక్ట్ కెసిఆర్ ఇంజనీర్ అవతారం ఎత్తి నిర్మించారని ఆ ప్రాజెక్టు నాలుగు నుండి ఐదు సంవత్సరాల కాలంలో ఒక సంవత్సరానికి 180 టీఎంసీల చొప్పున నీళ్ళు ఎత్తి పోసారని అబదప్పు మాటలు చెప్పి పబ్బం గడిపారు. అలా అయితే ఐదు సంవత్సరాల కాలంలో 900 టీఎంసీల నీరును పోయాల్సి ఉండగా 74.5 టిఎంసిల నీళ్లను మూడు ప్రాంతాలు మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల లిఫ్ట్ ల ద్వారా ఎల్లంపల్లికి పంపిణీ చేసి ఎల్లంపల్లి లో ఉన్న 40 టీఎంసీల నీరును కలుపుకొని కేవలం 114 టీఎంసీల నీళ్లను ఐదు సంవత్సరాలలో ఎత్తిపోసారని విమర్శించారు. కాలేశ్వరం ప్రాజెక్ట్ తెలంగాణ మానస పుత్రిక అని, ప్రపంచంలో ఎనిమిదో వింత అని సొంత బస్సులలో రైతులను, ప్రజలను తరలించి టూరిజం ప్రాజెక్టుగా చూపించారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటి నుండి ఎస్సారెస్పీ ఎల్లంపల్లి వరద కాలువల ద్వారా ఈ రాష్ట్ర రైతాంగానికి కాళేశ్వరం తో సంబంధం లేకుండా గతంలో ఎన్నడు లేని విధంగా 83 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రైతంగం పండించేందుకు నీరును అందించడం జరిగిందన్నారు. పీవీ నరసింహా రావు దేశ ప్రధానిగా ఉన్న సమయంలో 200 కోట్లతో వరద కాలువలకు శంకుస్థాపన చేపట్టారని అప్పటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి వరద కాలువలను పూర్తి చేసి ఎస్సారెస్పీ ద్వారా రెండు డ్యాములు నింపారని తెలిపారు. తుమ్మిడి ఎట్టి దగ్గర ప్రాజెక్టు నిర్మాణానికి వైయస్ రాజశేఖర్ రెడ్డి మహారాష్ట్ర ప్రభుత్వాన్ని ఒప్పించి ఐదున్నర కోట్ల రూపాయలను కాంగ్రెస్ ప్రభుత్వం ఖర్చు పెట్టి వరద కాలువల నిర్మాణం చేపట్టిందని 182 కిలోమీటర్ల పైన కాలువల నిర్మాణం పూర్తయిందని వివరించారు. ఈ ప్రాజెక్టును పూర్తి చేసేందుకు కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉత్తమ్ కుమార్ రెడ్డిలు లేఖ ఇచ్చారని వివరించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్లు పట్టణ కౌన్సిలర్లు, పలు గ్రామాల సర్పంచ్లు మరియు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి పర్యటనలను మేము నియంత్రించాలా?

- **డీఎంకేపై సుప్రీం ఫైర్**

టిమీడియా?, జూలై 7, ఢిల్లీ బ్యూరో :

కరూర్ తొక్కిసలాటపై తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ బహిరంగ ప్రకటనలు చేయకుండా నిరోధించాలని డీఎంకే వేసిన పిటిషన్?పై మంగళవారం సుప్రీంకోర్టు తీవ్రవ్యాఖ్యలు చేసింది. 'సీఎం పర్యటనలను మేము నియంత్రించాలా?' అని ఆగ్రహం వ్యక్తం చేసింది. దేశపౌరులందరికీ భావప్రకటనా స్వేచ్ఛ ఉంటుందని, దానిపై ఆంక్షలు విధించాలా? అంటూ ప్రశ్నించింది. సీఎం విజయ్? జులై 10న కరూర్ పర్యటనకు వెళ్లనున్నారు. తొక్కిసలాట సమయంలో మరణించిన వారి కుటుంబాలతో మాట్లాడనున్నారు. ఈ నేపథ్యంలోనే, సీఎం విజయ్?, మంత్రి అధవ్? అర్జున సహా ఇతర నిందితులు బహిరంగ ప్రకటనలు చేయకుండా నిరోధించాలని, బాధిత కుటుంబాలతో వారు జరిపే చర్చలను కూడా నియంత్రించాలని కోరుతూ డీఎంకే సుప్రీంకోర్టులో పిటిషన్ వేసింది. అయితే ఈ పిటిషన్?ను విచారించేందుకు జస్టిస్? కెవి విశ్వనాథన్?, జస్టిస్? అలోక్?ల ద్విసభ్య ధర్మాసనం నిరాకరించింది. దీనితో పిటిషనర్ తరఫు న్యాయవాది దీనిని ఉపసంహరించుకోవడానికి అనుమతి కోరారు. అందుకు ధర్మాసనం అంగీకరించింది. అయితే చట్టప్రకారం అందుబాటులో ఉన్న ఇతర మార్గాలను ఆశ్రయించే స్వేచ్ఛను పిటిషనర్?కు కల్పించింది. గతేడాది కరూర్? తొక్కిసలాట ఘటనపై సుప్రీంకోర్టు సీబీఐ విచారణకు ఆదేశించింది. ప్రస్తుతం ఈ కేసు దర్యాప్తు జరుగుతోంది. ఈ నేపథ్యంలో జులై 10న సీఎం విజయ్? కరూర్? తొక్కిసలాట మరణించిన వారి కుటుంబాలకు పరిహారం (ఎక్స్?గ్రేషియా), కారుణ్య నియామక పత్రాలను పంపిణీ చేయాలని తలపెట్టారు. ఈ నేపథ్యంలోనే డీఎంకే ఈ అత్యవసర పిటిషన్?ను దాఖలు చేయడం గమనార్హం.

కోర్టులో జరిగిన వాదోపవాదాలు

డీఎంకే తరఫున సీనియర్? అడ్వకేట్? రంజిత్ కుమార్ తన వాదనలు వినిపించారు. తమిళనాడు మంత్రులు బహిరంగ ప్రకటనలు చేస్తూ, కరూర్? తొక్కిసలాట కేసుపై ఒక ప్రత్యేకమైన కథనాన్ని సృష్టిస్తున్నారు. ఇది ఈ కేసును సీబీఐకు బదిలీ చేస్తూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును ఉల్లంఘించడమే అవుతుందని అన్నారు. ఈ వాదనపై జస్టిస్? విశ్వనాథన్? స్పందిస్తూ, "ముఖ్యమంత్రి పర్యటనలను సుప్రీంకోర్టు నియంత్రించాలని, ఆయన రూట్ మ్యాప్?ను న్యాయస్థానం ఖరారు చేయాలని మీరు కోరుకుంటున్నారా?" అని ప్రశ్నించారు. దీనికి రంజిత్ కుమార్? వివరణ ఇస్తూ, తాము బాధితులకు పరిహారం అందించడాన్ని వ్యతిరేకించడం లేదని, అయితే సీఎం, ఇతర మంత్రులు కేసు మెరిట్స్?పై వ్యాఖ్యలు చేయకుండా నిలువరించాలని మాత్రమే కోరుతున్నామని చెప్పారు. దీనిపై జస్టిస్? విశ్వనాథన్ స్పందిస్తూ, "అంటే వాక్ స్వాతంత్ర్యంపై మేము స్టే ఇవ్వాలని మీరు కోరుతున్నారా? వారి మాటలకు మీ మాటలతోనే సమాధానం ఇవ్వండి. సీబీఐ విచారణకు ఆదేశించిన కేసులో, ఒక రాజకీయ ప్రత్యర్థిని చేర్చి, ఒకదాని తర్వాత ఒకటిగా ఆదేశాలు జారీ చేయడానికి సుప్రీంకోర్టు ఎలా అనుమతిస్తుంది?"? అని ప్రశ్నించారు. బాధిత కుటుంబాలకు రూ.10 లక్షల ఎక్స్?గ్రేషియా, కారుణ్య నియామక ఉత్తర్వులు అందించడం వల్ల విచారణ ఎలా ప్రభావితం అవుతుంది? అని న్యాయమూర్తి ఆశ్చర్యం వ్యక్తం చేశారు. "మీరు బాగా ఆలోచించే ఈ పిటిషన్?ను వేశారా?" అని సీనియర్? అడ్వకేట్? రంజిత్ కుమార్?ను జస్టిస్? విశ్వనాథన్ ప్రశ్నించారు. దీనికి రంజిత్ కుమార్ సమాధానమిస్తూ, విజయ్? ఈ కేసులో డ్యూయెల్ రోల్ పోషిస్తున్నారని అన్నారు. ఒక వైపు ఈ కేసులో నంబర్?-1 నిందితుడిగా ఉన్న విజయ్?, మరోవైపు ముఖ్యమంత్రిగా ఉండి బాధితులకు పరిహారం అందించడానికి సిద్ధమవుతున్నారని పేర్కొన్నారు. వెంటనే జస్టిస్ విశ్వనాథన్ ఆ వాదనలను అడ్డుకున్నారు. ఎఫ్?ఐఆర్?లోని నిందితుల పేర్లలో విజయ్ పేరు లేదని స్పష్టం చేశారు. "ఎవరు నంబర్ వన్? నిందితుడు? మీ పిటిషన్?లో కానీ, గత ప్రభుత్వం నమోదు చేసిన ఎఫ్ఐఆర్?లో గానీ విజయ్?ను నిందితుడిగా పేర్కొనలేదు. దయచేసి మీరు చెబుతున్న వివరాలను సరిచూసుకోండి" అని సూచించారు. మరోవైపు రెస్పాండెంట్స్? (విజయ్ తరఫు న్యాయవాది) తరఫు సీనియర్ అడ్వకేట్ నీరజ్ కిషన్? కౌల్ మాట్లాడుతూ, కరూర్ తొక్కిసలాట కేసులో సీఎం విజయ్ నిందితుడు కాదని పేర్కొన్నారు. ఇది విన్న జస్టిస్ విశ్వనాథన్? డీఎంకే తరఫు న్యాయవాదితో మాట్లాడుతూ, "ఈ కేసులో నిందితులుగా ఉన్న కొందరు మంత్రులు మాత్రమే, ముఖ్యమంత్రి కాదు. మీరు కోర్టును రాజకీయ పోరాట వేదికగా ఎందుకు మారుస్తున్నారు? ఈ పిటిషన్?ను విచారణ చేయడానికి మేము సిద్ధంగా లేము. అందుకే పిటిషన్?ను ఉపసంహరించుకోవాలని సూచిస్తున్నాం" అని అన్నారు. దీనితో సుప్రీంకోర్టు ఏర్పాటు చేసిన జస్టిస్? (రిటైర్డ్?) అజయ్ రస్తోగి నేతృత్వంలోని కమిటీ ముందు ఈ విషయాన్ని లేవనెత్తే అవకాశం ఇవ్వాలని రంజిత్ కుమార్ కోరారు. అలాగే కేసుపై వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన తమిళనాడు మంత్రి ఆధవ్ అర్జునపై కోర్టు ధిక్కారణ పిటిషన్? దాఖలు చేయనున్నట్లు తెలిపారు. ఈ వాదనలు అన్నీ విన్న ధర్మాసన డీఎంకే పిటిషన్?ను కొట్టివేసింది.

24 గంటల్లో 600 మిల్లీమీటర్ల వర్షం

- **వరదలతో దెబ్బతిన్న నిర్మాణాలు, వాహనాలు**

టిమీడియా?, జూలై 7, ఢిల్లీ బ్యూరో :

దేశంలో పలుచోట్ల వర్షాల దంచికొడుతున్నాయి. ముఖ్యంగా ముంబయి, జమ్మూకశ్మీర్లోభారీ వర్షాలదాటికిరోడ్లు జలమయ మయ్యాయి. కొన్ని చోట్ల ట్రాఫిక్? సమస్య ఏర్పడింది. భారీ వర్షాల నేపథ్యంలో నాసిక్?లో హై అలర్ట్? ప్రకటించారు. ప్రభావిత ప్రాంతాల్లో పాఠశాలలు మూసివేశారు. త్రయంబకేశ్వర్ ఆలయంలో దర్శనాలు నిలిపివేశారు. అ

చైనాలో భారీ వర్షాలు

- **విరిగిపడిన కొండచరియలు- 11మంది మృతి**

టిమీడియా?, జూలై 7, ఢిల్లీ బ్యూరో :

చైనాలో రుతుపవనాలు తీవ్ర బీభత్సం సృష్టిస్తున్నాయి. భారీ వర్షాలు, కొండచరియలు విరిగిపడటం, వరదలు వంటి వివిధ ఘటనల కారణంగా సుమారు 11 మంది మరణించగా, మరో 331 మంది గాయపడ్డారని అధికారులు తెలిపారు. గాన్సు ప్రావిన్స్‌లో కొండచరియలు విరిగిపడటంతో సుమారు 33 మంది మట్టిదిబ్బల కింద చిక్కుకోగా కొందరిని రక్షించారు. హుబే, గ్వాంగ్జీ ప్రాంతాల్లో కొందరు ప్రాణాలు కోల్పోయారు. వందలాది మంది గాయపడగా, నివాసితులను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ అధికారులను ఆదేశించారు.వాయువ్య చైనాలోని గాన్సు ప్రావిన్స్ లాంగ్నన్ నగర పరిధిలోని నాన్హే టౌన్‌షిప్‌లో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా భారీ కొండచరియలు విరిగిపడ్డాయి. ఈ ప్రమాదంలో 33 మంది మట్టిదిబ్బల కింద చిక్కుకున్నట్లు అధికారులు తెలిపారు. సమాచారం అందుకున్న వెంటనే రెస్క్యూ బృందాలు ఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు ప్రారంభించాయి. ఇప్పటివరకు 17 మందిని సురక్షితంగా బయటకు తీసినట్లు ప్రభుత్వ మీడియా వెల్లడించింది. మిగిలిన 16 మందిని గుర్తించేందుకు నిరంతరం గాలింపు కొనసాగుతోందని తెలిపాయి. కొండచరియలు విరిగిపడటానికి గల కచ్చితమైన కారణాలను అధికారులు పరిశీలిస్తున్నారు. సహాయక చర్యల కోసం భారీ యంత్రాలు, ప్రత్యేక బృందాలను రంగంలోకి దించారు.

11 మంది మృతి

మరోవైపు మధ్య చైనాలోని హుబే ప్రావిన్స్ కూడా తీవ్ర తుపానులు, ఉరుములు, బలమైన

ఈదురుగాలులతో వణికిపోయింది. హువాంగ్షి, హువాంగ్‌గాంగ్ తదితర నగరాల్లో సుడిగాలులు బీభత్సం సృష్టించాయి. ఈ ఘటనల్లో కనీసం 11 మంది మరణించగా, ఒకరి ఆచూకీ ఇంకా లభించలేదు. హువాంగ్‌గాంగ్‌లోని హువాంగ్‌జౌ ప్రాంతంలో 275 మంది గాయపడినట్లు అధికారులు తెలిపారు. ముందుజాగ్రత్త చర్యగా 408 మంది స్థానికులను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. హువాంగ్‌గాంగ్ నగరంలో భారీ గాలుల కారణంగా ఒక గిడ్డంగి పూర్తిగా ధ్వంసమైంది. పలుచోట్ల ట్రక్కులు బోల్తాపడగా, విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. చెట్లు విరిగిపడటంతో రహదారులపై రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా కూడా నిలిచిపోయింది.

సురక్షిత ప్రాంతాలకు తరలింపు

దక్షిణ చైనాలోని గ్వాంగ్జీ ప్రావిన్స్?లో పరిస్థితి మరింత ఆందోళనకరంగా మారింది. మైసాక్? తుపాను ప్రభావంతో కుండపోత వర్షాలు కురవడంతో విస్తృతంగా వరదలు సంభవించాయి. ఈ వరదల్లో నలుగురు మరణించగా, మరో ఎనిమిది మంది గల్లంతైనట్లు అధికారులు వెల్లడించారు. సోమవారం సాయంత్రం నాటికి సుమారు 48 వేల మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించగా, 55 వేల మందికిపైగా వరదల ప్రభావానికి గురయ్యారు. భారీ వర్షాల కారణంగా కొన్ని ప్రాంతాల్లో జలాశయాల ఆనకట్టలు దెబ్బతిన్నాయి. రాజధాని నాన్నింగ్‌లో వరద నియంత్రణ అత్యవసర హెచ్చరికను అత్యున్నత స్థాయికి పెంచారు. నాన్నింగ్ నగరవ్యాప్తంగా ఇప్పటివరకు 62 వేలకు పైగా ప్రజలను అత్యవసరంగా సురక్షిత ప్రాంతాలకు తరలించారు. ఆనకట్ట గోడలు కూలిపోవడంతో బురద నీరు ఉధృతంగా ప్రవహించిన దృశ్యాలు సీసీటీవీలో స్పష్టంగా కనిపించాయి. ఫాంగ్‌చెంగాంగ్ ప్రాంతంలో నదులు పొంగిపొర్లడంతో ఇళ్లు, వాహనాలు వరద నీటిలో చిక్కుకున్నాయి. అలాగే ఈ వాతావరణ పరిస్థితుల కారణంగా 22 భవనాలు పూర్తిగా ధ్వంసం కాగా, మరో 4,855 భవనాలు దెబ్బతిన్నాయని నివేదిక పేర్కొంది.

వెయ్యికి పైగా సిబ్బందితో సహాయక చర్యలు

వరద ప్రభావిత ప్రాంతాల్లో చిక్కుకుపోయిన ప్రజలను రక్షించేందుకు సహాయక సిబ్బంది గాలితో నింపిన పడవలను వినియోగిస్తున్నారు. పడవలు, ప్రత్యేక వాహనాలు, డ్రోన్ల సహాయంతో వెయ్యికి పైగా సిబ్బందిని ప్రభావిత ప్రాంతాలకు పంపినట్లు అధికారులు తెలిపారు. నిరంతర వర్షాల కారణంగా సహాయక చర్యలకు ఆటంకాలు ఎదురవుతున్నప్పటికీ, ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు కొనసాగుతున్నాయి. ఈ పరిస్థితిపై చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ స్పందించారు.?

బంగ్లాదేశ్‌లోనూ ఇదే పరిస్థితి

ఇదిలా ఉండగా బంగ్లాదేశ్‌లో కూడా ఇదే పరిస్థితి నెలకొంది. కురుస్తున్న భారీ వర్షాల కారణంగా సంభవించిన కొండచరియల విపత్తులో ఐదుగురు పిల్లలతో సహా కనీసం ఎనిమిది మంది రోహింగ్యా శరణార్థులు మృతి చెందారని అధికారులు తెలిపారు. ఆదివారం నుంచి అనేక కొండచరియలు విరిగిపడిడంతో సహాయక బృందాలు ఏడు మృతదేహాలను వెలికితీశారు.

వర్షాకాలంలో జలపాతాల హోరు

- **అప్రమత్తంగా లేకుంటే ప్రమాదం**

టిమీడియా?, జూలై 7, వరంగల్ :

వర్షాకాలంలో ప్రకృతి పచ్చని చీర కట్టుకొని స్వాగతిస్తుంటుంది. జలపాతాలు కూడా నీటితో నిండి కళకళలాడుతుంటాయి. పర్యాటకులకు కనులవిందుగా ఉంటుంది. అందుకే ఈ సీజన్?లో ట్రిప్?లకు ఎక్కువగా వెళ్తుంటారు. అయితే ఉమ్మడి వరంగల్? జిల్లాలో ఎన్నో సందర్శనీయ ప్రాంతాలు ఉన్నాయి. ఈ క్రమంలో పిల్లలు, యువత, పెద్దలు ఎంతో ఉత్సాహంగా వస్తున్నారు. కానీ జలపాతాలు ఎక్కువగా దట్టమైన అడవుల్లో ఉంటాయి. వీటిని చూసేందుకు వెళ్లే క్రమంలో ప్రమాదాలు కూడా పొంచి ఉంటాయని, అనుమతి లేని వాటి వద్దకు వెళ్లి చూడవద్దని అటవీ, పోలీసు అధికారులు సూచిస్తున్నారు.

అడ్డుకుంటున్నా ఆగని పర్యాటకులు

ప్రస్తుతం ఎగువన కురుస్తున్న వర్షాల కారణంగా వాజేడు మండలంలోని బొగత జలపాతం పచ్చని చెట్ల మధ్య కొండల నుంచి జాలువారుతుంది. ఇక్కడకు వెళ్లేందుకు అటవీశాఖ అధికారులు అనుమతినిస్తున్నారు. కానీ ఇదే మండలంలో ఉన్న దుసపాటిలొద్ది జలపాతం, అరుణాచలపురంలోని గుండం, దూలాపురం సమీపంలోని మాసంలొద్ది, వెంకటాపురం మండలంలోని ముత్యంధార, మహితాపురం సమీపంలోని గడిచెరువు జలపాతాల సందర్శనకు అనుమతి లేదు. అయినప్పటికీ కొంతమంది పొలంగట్లు, అడ్డదారుల్లో అక్కడకు వెళ్తున్నారు.

అనుమతి ఉన్నది వీటికే

వర్షకాలం నేపథ్యంలో కేవలం మహబూబాబాద్ జిల్లాలోని భీముని జలపాతం, ములుగు జిల్లాలోని బొగత జలపాతాలకు మాత్రమే ఇప్పుడు అనుమతులు ఉన్నాయి. ఒకవేళ భారీ వర్షాలు, వరదలు ఉన్నప్పుడు అనుమతులను రద్దు చేస్తున్నారు. సందర్శకులు జలపాతాలను చూసేందుకు వచ్చి వాటి లోతు తెలియక అందులో కొట్టుకుపోయి ప్రాణాలు కోల్పోతున్నారు. అలాగే దట్టమైన అడవుల్లో వన్యప్రాణులు కూడా సంచరిస్తుంటాయి. అవి కూడా దాడి చేసే ప్రమాదం ఉంది. అందుకే సురక్షిత ప్రాంతాలనే చూసి క్షేమంగా ఇంటికి వెళ్లాలని అధికారులు అంటున్నారు.

ఆహ్లాదం మాటున అపాయం

బొగత జలపాతం తెలంగాణ నయాగరా జలపాతంగా ప్రసిద్ధి చెందింది. అయితే అక్కడ ఇప్పటి వరకూ 24 మంది చనిపోయారు. ఏడుబావుల జలపాతంలో 7 మంది, దుసపాటిలొద్దిలో 8 మంది ప్రాణాలు కోల్పోయారు. చనిపోయిన వారిలో యువకులే అధికంగా ఉన్నారు. అందుకే అటవీశాఖ అధికారులు సూచికలు ఏర్పాటు చేసి, సిబ్బందిని పహారా పెట్టారు.

పాటించాల్సిన జాగ్రత్తలు ఇవే!

అటవీ, పోలీసు శాఖ సూచనలు, సలహాలు తప్పక పాటించాలి
అధికారులు అనుమతించని జలపాతాలకు వెళ్లకపోవటమే ఉత్తమం
జలపాతాల్లోకి వెళ్లి స్నానాలు చేసేటప్పుడు లోతు ప్రాంతాలకు వెళ్లకూడదు
సెల్ఫీలు, వీడియోలంటూ లోపలికి వెళ్లకుండా జన సంచారం ఉన్న వైపే ఉండటం మంచిది,ఒకవేళ భారీ వర్షాలు వస్తే సందర్శించక పోవటమే మేలు.

సూపర్ మార్కెట్‌ను సందర్శించిన ఎంఎల్ఏ

టీ మీడియా, జులై 7 పెబ్బేరు:

వనపర్తి జిల్లా పెబ్బేరు పట్టణంలో బునాదిపురం గ్రామానికి చెందిన శివరాజు యాదవ్ 2 రోజుల క్రితం పెబ్బేరు మున్సిపాలిటీ పరిధిలోని అంబేద్కర్ చౌరస్తాలో ప్రారంభించిన పీ ఎస్ ఆర్ సూపర్ మార్కెట్ సందర్శించారు పెబ్బేరు పర్యటనలో బాగంగా వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి వనపర్తి డి సి సి అధ్యక్షులు శివసేన రెడ్డి లు సూపర్ మార్కెట్ యజమాని శివరాజ్ యాదవ్ ను అభినందించారు.అనంతరం మాట్లాడుతూ నాణ్యమైన వస్తువులు వినియోగ దారులకు అందించి తాము ఎంచుకున్న రంగం లో రాణించాలని కోరారు ఈ కార్యక్రమం లో పెబ్బేరు మార్కెట్ వైస్ చైర్మన్ విజయ వర్ధన్ రెడ్డి జిల్లా యువజన నాయకులు రంజిత్ కుమార్ టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దయాకర్ రెడ్డి బునాదీపురం కాంటెస్టెడ్ సర్పంచ్ వనం మల్లేష్ యాదవ్ నాయకులు నరసింహ నాయుడు తదితరులు పాల్గొన్నారు.



మార్కెట్ యాడ్ భవనానికి భూమి పూజ చేసిన మంత్రి

టీ మీడియా, జూన్ 7 ,ఆత్మకూరు:

మక్తల్ నియోజకవర్గం ఆత్మకూరు పట్టణంలో 85 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించనున్న మార్కెట్ యార్డ్ కమిటీ భవన నిర్మాణానికి మంత్రి వాకిటి శ్రీహరి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రితో పాటు మార్కెట్ యార్డు చైర్మన్ రహమతుల్లా, రాష్ట్ర కల్లు గీత సహకార కార్పొరేషన్ వైస్ చైర్మన్ నాగరాజు గౌడ్, మున్సిపల్ ఛైర్ పర్సన్ నాగమణి, వైస్ ఛైర్ పర్సన్ శ్రీనివాసులు, ఆత్మకూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగేష్, పట్టణ అధ్యక్షులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ధరణి డాక్యుమెంట్లపై విచారణ

- **ఆందోళనలో పలువురు తహసీల్దార్లు, డీటీలు**

టిమీడియా?, జూలై 7, హైదరాబాద్ బ్యూరో :

గత బీఆర్?ఎస్? ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ధరణి పోర్టల్‌లోని సాంకేతిక లొసుగులను ఆసరాగా చేసుకుని జరిగిన భూ దోపిడీపై విచారణ బృందం క్షేత్రస్థాయిలో తనిఖీలను వేగవంతం చేసింది. తెలంగాణ వ్యాప్తంగా దాదాపు 10 వేల ఎకరాలకు పైగా భూముల యాజమాన్య హక్కులను మార్చేసినట్లు ఇప్పటికే గుర్తించగా, ఈ అక్రమం వెనుక కీలకంగా ఉన్న పాత్రధారులు, సూత్రధారులను గుర్తించే పనిలో పడ్డారు. రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజిగిరి, సంగారెడ్డి, సిద్దిపేట, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో ఇప్పటికే పలువురిని విచారణ అధికారులు గుర్తించారు. తహసీల్దారు, నాయబ్ తహసీల్దార్లు (డీటీ), ధరణి ఆపరేటర్లను ప్రశ్నించి అనుమానాలు బలపడినచోట సంజాయిషీ సమన్లు జారీ చేస్తున్నారు. కొన్ని జిల్లాల్లో మాజీ రెవెన్యూ ఉద్యోగులు, కొందరు దళారుల పాత్ర వెలుగు చూసినట్లు సమాచారం. కొన్ని జిల్లాల్లో భూ యజమానులకు తెలియకుండానే వారి భూములు ఇతరుల పేర్లపైకి మారడం క్షేత్రస్థాయిలో తీవ్ర కలకలం రేపుతోంది.

సెల్‌ఫోన్‌కు ఓటీపీ రాకుండానే

ధరణి పోర్టల్‌లో పట్టా భూముల యాజమాన్య హక్కులు ఇతరుల పేర్ల మీదకు మార్చాలంటే భూ యజమానికి తెలియకుండా చేయడం

అసాధ్యమైన పని. యజమాని ఆధార్, బయోమెట్రిక్, ఫోన్ నంబరు ఉంటేనే హక్కుల మార్పిడి పూర్తి అవుతుంది. యజమాని సెల్‌ఫోన్‌కు వచ్చే ఓటీపీ సంఖ్యను నమోదు చేశాకే కంప్యూటర్‌లో లావాదేవీ ప్రక్రియ ముందుకు సాగుతుంది. ఈ మొత్తం ప్రక్రియకు సైతం మస్కా కొట్టించి ఎకరాలకు ఎకరాలు ఇతరుల పేర్లపైకి అక్రమంగా మార్చేశారు.

వెలుగులోకి కొన్ని ఉదంతాలు

నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట మండలం హాజీపూర్‌లో 1.18 ఎకరాల ఎసైన్డ్ భూమిని ఏ మాత్రం యజమానికి తెలియకుండా వేరే వ్యక్తుల పేర్లపైకి ఎక్కించేశారు. నిషేధిత జాబితాలో (22 ఎ) ఉండే ఎసైన్డ్ భూమిని రిజిస్ట్రేషన్- మ్యుటేషన్ చేయడం అస్సలు సాధ్యం కాదు. పైగా యజమాని, అతని కుటుంబ సభ్యులకు తెలియకుండా చేయడం కుదరదు. కానీ, ఇక్కడ ధరణి ఆపరేటర్, మరి కొంత మంది సిబ్బంది కలిసి టెక్నాలజీని ఉపయోగించి హక్కుల మార్పిడికి పాల్పడ్డారు. రెండు రోజుల క్రితం దీనిపై జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ చర్యలు తీసుకున్నారు.జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఐదుగురు రైతులకు చెందిన భూమి వేరే వ్యక్తుల పేర్లపైకి మారింది. రైతులు దీనిని గుర్తించి జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడంతో ఈ అక్రమం బయటకు వచ్చింది. ఈ అంశంపై ప్రస్తుతం దర్యాప్తు కొనసాగుతోంది.రాజధాని హైదరాబాద్?కు ఆనుకుని ఉన్న మేడ్చల్, రంగారెడ్డి జిల్లాల్లోని కమర్షియల్? ప్రాంతాల్లో ఇలాంటి అక్రమ లావాదేవీలు పెద్ద ఎత్తున ఉన్నట్లు గుర్తించారని తెలుస్తోంది.

పాత్రధారులపై ఆరా క్షేత్రస్థాయిలో అధికారుల్లో గుబులు

రెవెన్యూ, రిజిస్ట్రేషన్ల శాఖ, ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ, ఎన్ఐసీ, సైబర్‌క్రైం తదితర విభాగాలతో ఏర్పడిన దర్యాప్తు బృందం అక్రమార్కులు చేసిన అరాచకాలను వెలికితీస్తోంది. తప్పుడు దారిలో హక్కులు మార్చడానికి ధరణి, ప్రస్తుత భూభారతి పోర్టల్ సాఫ్ట్‌వేర్‌కు ఏ విధంగా గండి కొట్టారనే విషయాన్ని నిశితంగా పరిశీలిస్తున్నారు. కొందరు మాజీ ధరణి ఆపరేటర్లు ఈ ప్రక్రియలో సాయం అందించినట్లు సమాచారం. అక్రమాల వెనుక ఉన్న పలువురు తహసీల్దార్లు, డిప్యూటీ తహసీల్దార్లు, ఇతర సిబ్బంది కొంత కలవరపాటుకు గురవుతున్నట్లు తెలుస్తోంది. ఈ అక్రమాల కోసం పోర్టల్ తెరవడానికి ఉపయోగించిన డిజిటల్ లాగిన్‌లను, అక్రమ లావాదేవీల ఫుట్‌ప్రింట్స్‌ను సైబర్ ఎక్స్?పర్ట్స్? తనిఖీలు చేస్తున్నట్లు సమాచారం.

అహ్మదాబాద్ వరుస పేలుళ్ల కేసు

38 మందికి మరణశిక్షను సమర్థించిన గుజరాత్ హైకోర్టు

టిమీడియా?, జూలై 7, ఢిల్లీ బ్యూరో :

2008 నాటి అహ్మదాబాద్ వరుస బాంబు పేలుళ్ల కేసులో గుజరాత్ హైకోర్టు కీలక తీర్పు వెలువరించింది. ఈ కేసులో 38 మంది దోషులకు గతంలో ప్రత్యేక న్యాయస్థానం విధించిన మరణశిక్షను, మరో 11 మందికి విధించిన జీవిత ఖైదును కోర్టు సమర్థించింది. జస్టిస్ ఎ.వై. కొగ్జే, జస్టిస్ సమీర్ దవేలతో కూడిన హైకోర్టు డివిజన్ బెంచ్, దిగువ కోర్టు ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ దాఖలైన అన్ని అప్పీళ్లను తోసిపుచ్చింది. నిషేధిత ఉగ్రవాద సంస్థ 'ఇండియన్ ముజాహిదీన్' సభ్యులకు ప్రత్యేక కోర్టు విధించిన శిక్షలను ఉన్నత న్యాయస్థానం సమర్థించింది. అలాగే, నిందితుల అప్పీళ్లన్నింటినీ హైకోర్టు తిరస్కరించింది. దీనితో పాటు, మృతుల బంధువులకు రూ.10 లక్షల పరిహారం చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. తీవ్రంగా గాయపడిన వారికి రూ.5 లక్షలు, స్వల్పంగా గాయపడిన వారికి రూ.1 లక్ష పరిహారం ఇవ్వాలని పేర్కొంది.

అసలేం జరిగింది?

2008 జులై 26వ తేదీ సాయంత్రం, సుమారు 45 నిమిషాల వ్యవధిలో అహ్మదాబాద్‌లోని వివిధ ప్రాంతాల్లో ఒకదాని తర్వాత ఒకటిగా 21 బాంబులు పేలాయి. మణి నగర్, ఇసాన్‌పుర్, నరోడా, బాపునగర్, సర్ఖేజ్, హత్కేశ్వర్ వంటి రద్దీ ప్రాంతాలను దుండగులు లక్ష్యంగా చేసుకున్నారు. నగరంలోని బస్సులు, బహిరంగ ప్రదేశాలు, మార్కెట్లలో బాంబులు అమర్చారు. అహ్మదాబాద్ సివిల్ హాస్పిటల్, ఎల్.జీ. హాస్పిటల్‌ను కూడా లక్ష్యంగా చేసుకున్నారు. మొదటి పేలుడులో గాయపడిన వారిని చికిత్స కోసం ఆసుపత్రికి తరలిస్తుండగా, అక్కడ మరో పేలుడు సంభవించింది. ఈ దాడిలో మొత్తం 56 మంది మరణించగా, 200 మందికి పైగా గాయపడ్డారు.ఈ ఉగ్రవాద దాడిపై సుదీర్ఘంగా విచారణ జరిపిన ప్రత్యేక కోర్టు 2022లో కీలక తీర్పును ప్రకటించింది. భారత న్యాయ చరిత్రలోనే అత్యధికంగా ఒకే కేసులో 38 మంది ఉగ్రవాదులకు ఉరిశిక్ష విధిస్తూ సంచలన నిర్ణయం తీసుకుంది. మిగిలిన 11 మందికి జీవితకాలం జైలు శిక్ష విధించింది. చట్టప్రకారం దిగువ కోర్టు విధించిన మరణశిక్ష అమలు కావాలంటే హైకోర్టు ధ్రువీకరణ తప్పనిసరి అవుతుంది. ఈ నేపథ్యంలో దాదాపు రెండేళ్లకు పైగా విచారణ జరిపిన గుజరాత్ హైకోర్టు, తాజాగా ఆ శిక్షలను ఖరారు చేస్తూ తుది తీర్పును వెలువరించింది.ఈ సందర్భంగా 2008 అహ్మదాబాద్ వరుస పేలుళ్ల కేసుపై ప్రభుత్వ ప్రాసిక్యూటర్ అమిత్ పటేల్ మాట్లాడారు. "స్పెషల్? కోర్టు 38 మందికి మరణశిక్ష, 11 మందికి జీవిత ఖైదు విధించింది. గుజరాత్ హైకోర్టు డివిజన్ బెంచ్ అప్పీళ్లను కొట్టివేసి, శిక్షల ధ్రువీకరణ పిటిషన్‌ను ఆమోదించింది. అలాగే, పేలుళ్లలో మరణించిన వారి కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ. 10 లక్షల పరిహారం చెల్లించాలని కోర్టు ఆదేశించింది. తీవ్రమైన గాయాలపాలైన వారికి రూ. 5 లక్షలు, స్వల్ప గాయాలైన వారికి రూ. 1 లక్ష చొప్పున పరిహారం అందించాలని కూడా పేర్కొంది" అని తెలిపారు.

ఈ కేసులో 77 మందిపై అభియోగాలు

ఈ కేసులో అహ్మదాబాద్ క్రైమ్ బ్రాంచ్, గుజరాత్ ఏటీఎస్, ఇతర

దర్యాప్తు సంస్థలు సంయుక్తంగా దర్యాప్తు నిర్వహించాయి. గుజరాత్‌తో సహా దేశంలోని వివిధ రాష్ట్రాల్లో అనుమానితులను అరెస్టు చేశారు. సాక్షుల ఆధారంగా మొత్తం కుట్రను ఛేదించినట్లు దర్యాప్తు సంస్థలు తెలిపాయి. ఈ కేసులో మొత్తం 77 మంది నిందితులపై అభియోగాలు మోపారు. సుదీర్ఘ విచారణ అనంతరం, 2022 ఫిబ్రవరి 8న అహ్మదాబాద్‌లోని ప్రత్యేక న్యాయస్థానం 49 మంది నిందితులను దోషులుగా నిర్ధారించగా, సాక్ష్యాధారాలు లేకపోవడంతో 28 మంది నిందితులను నిర్దోషులుగా విడుదల చేసింది.మరోవైపు, న్యాయస్థానం ఇచ్చిన తీర్పుపై గుజరాత్ ఉప ముఖ్యమంత్రి హర్ష్ సంఘవి ఎక్స్?లో స్పందించారు. బాంబు పేలుళ్ల కేసులో గుజరాత్? హైకోర్టు చరిత్రాత్మక తీర్పును వెలువరించిందన్నారు. ఈ కేసులో దాదాపు నిందితులందరికి శిక్ష ఖరారైందని చెప్పారు. చివర్లో జై హింద్ అంటూ ముగించారు.

రామ మందిరం కానుకలన్నీ సురక్షితం

చెప్పారు. ప్రతి ఏడాది స్వతంత్ర చార్టర్డ్ అకౌంటెంట్ సంస్థ ద్వారా భౌతిక ధ్రువీకరణ కూడా జరుగుతుందన్నారు. సోషల్ మీడియాలో కనిపించడం లేదని ప్రచారం జరిగిన వెండి చరణ పాదుకలు, వెండి కాకభుశండి, బంగారు రామచరిత మానస్ కూడా మీడియాకు చూయిస్తూ అన్నీ ట్రస్ట్ వద్ద భద్రంగా ఉన్నాయని స్పష్టం చేశారు.

సెట్ దర్యాప్తులో తేలిందిదే

ఉత్తర్ ప్రదేశ్ ప్రభుత్వం ఈ కేసు విషయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్?) నగదు విరాళాల లెక్కింపులో అక్రమాలు జరిగినట్లు ప్రాథమిక ఆధారాలు గుర్తించింది. ఏప్రిల్ 27 నుంచి జూన్ 5 మధ్య నమోదైన సీసీటీవీ ఫుటేజీలో సుమారు 70 సందర్భాల్లో నగదు లెక్కించే సిబ్బంది డబ్బును దుస్తులు, జేబులు, చెప్పుల్లో దాచుకున్నట్లు గుర్తించినట్లు నివేదిక పేర్కొంది. ఈ కేసులో ఇప్పటివరకు 8 మంది అరెస్ట్ అయ్యారు. అయితే బంగారు, వెండి విలువైన కానుకలు కనిపించడం లేదన్న ఆరోపణలకు ఇప్పటివరకు ఆధారాలు లభించలేదని సిట్ వెల్లడించింది.

చంపత్ రాయ్‌పై ట్రస్ట్ కీలక వ్యాఖ్యలు

ఈ వివాదం నేపథ్యంలో ట్రస్ట్ పరిపాలనా విభాగంలో కీలక మార్పులు చేపట్టాలని నిర్ణయించింది. ట్రస్టుకు సీఈఓ నియామకం, ముగ్గురు సభ్యులతో సెర్చ్ కమిటీ ఏర్పాటు, విరాళాల నిర్వహణ వ్యవస్థలో సంస్కరణలు, పరిపాలనా పర్యవేక్షణ మరింత బలోపేతం చేయడం వంటి నిర్ణయాల్ని ప్రకటించింది. 'వృత్తిపర పరిపాలనా పర్యవేక్షణ లేకపోవడం వల్లే ఈ పరిస్థితి వచ్చింది. ఇకపై అలాంటి లోపాలు లేకుండా సీఈఓను నియమిస్తాం' అని గోవింద్ దేవ్ గిరి తెలిపారు. ఇదే సమయంలో రాజీనామా చేసిన ట్రస్ట్ మాజీ ప్రధాన కార్యదర్శి చంపత్ రాయ్ నిజాయతీపై తనకు ఎలాంటి సందేహం లేదని గోవింద్ చెప్పారు. అయితే ఆయన తప్పుడు వ్యక్తుల్ని నమ్మారని, ముఖ్యంగా డ్రైవర్ రామ్ యాదవ్‌కు (టిన్ను యాదవ్) ఎక్కువ బాధ్యతలు అప్పగించడం పెద్ద పొరపాటుగా మారిందన్నారు. ఈ వ్యవహారం వెనుక డ్రైవర్‌తో పాటు బయట వ్యక్తుల ప్రమేయం కూడా ఉండొచ్చని ఆయన అభిప్రాయపడ్డారు.

సమయానికి జీతాలు ఇవ్వని ఏజెన్సీలపై చర్యలు

- **ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

టీ మీడియా, జులై 7,హైదరాబాద్ బ్యూరో:

మరింత పారదర్శకత కోసం తెలంగాణ రాష్ట్రంలో పరిపాలన వ్యవస్థను డిజిటలైజ్ చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. డిజిటల్ గవర్నెన్స్‌కు ప్రణాళికలు సిద్ధం చేయడంతో పాటు అవసరమైన చట్టాలను రూపొందించాలని చెప్పారు. ప్రజలకు మెరుగైన సేవలను అందించడంతో పాటు సంక్షేమ పథకాలు నేరుగా లబ్ధిదారులకు చేర్చేందుకు డిజిటల్ గవర్నెన్స్ ఉపయోగపడుతుందని అభిప్రాయపడ్డారు. ఎంసీఆర్? హెఆర్డీలోని బోధి పెవిలియన్ లో కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు.

ఏజెన్సీలపై కఠిన చర్యలు తీసుకోవాలి

ప్రభుత్వ ఉద్యోగులతో పాటు కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ఒకటో తారీఖున జీతాలు అందించేందుకు వివరాలను పూర్తిగా డిజిటలైజ్ చేయాలని అధికారులకు సూచించారు.

మంత్రిని గౌరవించమని కడియం శ్రీహరికి చెప్పండి

సమన్వయాన్ని దెబ్బతీయడమే కాకుండా అధికార యంత్రాంగంలో అయోమయానికి దారితీసే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. కడియం శ్రీహరి సమీక్షించడం పరిపాలనా వ్యవస్థకు విరుద్ధమని, దేవాలయాలకు సమస్య ఉంటే మంత్రి, అధికారులకు వినతి పత్రం ఇవ్వాలని తెలిపారు.

పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలి

ఈ వ్యవహారాన్ని పార్టీ, ప్రభుత్వ స్థాయిలో సమగ్రంగా విచారించాలని ముఖ్యమంత్రిని కోరారు. సంబంధిత అంశాలపై పూర్తి వివరణ తీసుకోవడంతోపాటు భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అలాగే పార్టీ క్రమశిక్షణ కమిటీ ద్వారా విచారణ జరిపించి తగిన చర్యలు తీసుకోవాలని కూడా మంత్రి కొండా సురేఖ తన ఫిర్యాదులో కోరారు.

మంత్రిని గౌరవించమని చెప్పండి

కడియం వ్యవహారంపై పార్టీ, ప్రభుత్వ స్థాయిలో విచారణ చేపట్టాలని కొండా సురేఖ లేఖలో కోరింది. ఈ అంశంపై కడియం శ్రీహరి వివరణ కోరాలని అన్నారు. మంత్రి అధికారాలను గౌరవించేలా కడియం శ్రీహరికి సూచించాలని, పార్టీ క్రమశిక్షణ కమిటీతో విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని లేఖలో పేర్కొన్నారు.